REGD No. H 18

విడిప్రతి 0-25 పై.

17-3-67 శుక్రవారం

"నవమణి"
ఎలక్ట్రిక్ మోటార్లు,
పంపులు,
కిలోబర్న్ స్టార్టర్లు,
ఎలక్ట్రిక్ సామానులకు
మూర్తి ఏజన్సీస్,
67, ట్రంకురోడ్డు (పొగతోట)
నెల్లూరు

జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 11

నేడే చూడండి
నెల్లూరు
శ్రీ లీలామహల్ లో
HEROES of TELEMARK
ప్రచండ యుద్ధవీరులు
(సినిమాస్కోప్) (కలర్)
సాహసోపేతమైన దృశ్యములు,
కరుణాపేతమైన సన్నివేశాలతో
నిండిన గొప్పచిత్రం.

# కేంద్ర మంత్రివర్గం-సంజీవరెడ్డిగారికి ఉద్వాసన!

## ఇందులో బ్రహ్మానందరెడ్డిగారిపాత్రలేదు-

## ఇందిరమ్మ'సిండికేట్'ను హతంచేసింది!

## పార్లమెంటరీపార్టీనాయకత్వ ఎన్నికకు రాజు, చెన్నారెడ్డి ఢిల్లీ ప్రయాణానికి సంబంధం?

### శ్రీకాకుళంలో ఆచార్య రంగాతో సంజీవయ్యగారి పోటీ?

(మా హైదరాబాదు విలేఖరి)

కేంద్రంలో ఇందిరాగాంధీ మొరార్జీ దేశాయిలమధ్య ఏకాభిప్రాయం కుదరడం, పోటీనుంచి విరమించుకొని ఇందిరాగాంధీ మంత్రివర్గంలో ఉపప్రధానిగా చేరడం ఎంత ఆశ్చర్యకరమైన పరిణామమో, నీలం సంజీవరెడ్డిగారికి ఉద్వాసనం, చెన్నారెడ్డిగారికి కేంద్రంలో కేబినెట్ హోదాతో మంత్రిత్వం లభ్యంకావడం కూడా అంతే ఆశ్చర్యకరమైనది.

సంజీవరెడ్డిగారికి ఉద్వాసన జరిగిందంటే, ఇందులో బ్రహ్మానందరెడ్డి పాత్ర ఉండివుంటుందనుకోవడం సహజం. కాని యిలాభావించడానికి అస్కారంలేదు. సంజీవరెడ్డిగారి విషయంలో నిర్ణయం పూర్తిగా ప్రధానమంత్రిదే అన్నారు బ్రహ్మానంద రెడ్డిగారు. నిజంకావచ్చు.

రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీనాయకుడుగా తిరిగి తానెన్నికైన నాటినుంచి, బ్రహ్మానందరెడ్డిగారు ఢిల్లీలో సంజీవరెడ్డి, సంజీవయ్యగార్లతో సఖ్యతకోసమే యత్నించారు.

క్రితంసారి ఆయన ఢిల్లీ వెళ్లినపుడు సంజీవయ్యగారిని కలుసుకున్నారు. సంజీవరెడ్డిగారు ఆరోజుల్లో తిరుపతి వచ్చినందున కలవలేకపోయారు. ఈసారి వెళ్లినపుడు రెండుసార్లు కలుసుకున్నారు.

అయిన్నా మీ మంత్రివర్గంలో చేరమని ఆహ్వానిస్తారా? అని ఒక విలేఖరి ప్రశ్నిస్తే "వ్యక్తులను అవమానపరచే అలవాటు నాకులేదు; పదవిలోనున్నా లేకపోయినా సంజీవరెడ్డిగారికి సీనియర్ నాయకునికున్న గౌరవం, మర్యాద ఉంటాయి" అన్నారు బ్రహ్మానందరెడ్డిగారు.

చాలామంది సంజీవరెడ్డిగారి ప్రస్తుత స్థితి ఆయన జాతకఫలమే అంటారు. ప్రతి రెండుమూడు సంవత్సరాలకు స్థానచలనం పదవుల్లో, స్థితిగతుల్లో మార్పులావడం ఆయన రాజకీయజీవితంలో మొదటినుంచి జరుగుతున్నదే. అలాంటిదే ఇదీ అంటారు. కావచ్చుకాని ఈసారి ఆయన కేంద్ర మంత్రివర్గంలో లేరంటే దానికిగల ప్రాధాన్యత మరొకటి ఉంది. అది భారత జాతీయ కాంగ్రెస్ చరిత్రకు సంబంధించినది- "సిండికేట్" ప్రధాన నాయకులందరు ఎన్నికల్లో పరాజయం పొందారు, ఒక్క సంజీవరెడ్డిగారు మినహా. కనుక ఆయనకు తప్పకుండా కేంద్ర మంత్రివర్గంలో స్థానముంటుందని రాజకీయ పరిశీలకులు భావించారు.

సిండికేటు నాయకులు కాంగ్రెస్ అధ్యక్షునితోనహా, కేంద్ర పార్లమెంటరీ పార్టీ నాయకత్వానికి పోటీ జరగకూడదనీ, మొరార్జీభాయికి ఉపప్రధానమంత్రి పదవినిచ్చి, పోటీ తప్పించాలని పట్టుబట్టారు శ్రీమతి ఇందిరాగాంధీ, ఈసలహా నొప్పుకొని మొరార్జీభాయిని మంచిచేసుకుని సిండికేటును సంతృప్తిపరచడానుకాని మరోవిధంగా సిండికేటుపై దెబ్బతీసారు. సంజీవరెడ్డిగారిని మంత్రివర్గంలో చేర్చుకొనకపోవడంవల్ల సిండికేటు పరిపాలనాధికారానికి సంబంధించినంతవరకు హతమైంది.

మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు సంజీవరెడ్డి కేంద్రమంత్రిగా లేనంత మాత్రాన వెంటనే కలగగల కొత్త పరిస్థితి ఏమీ ఉండదు. సమైక్య వర్గపు స్థానికనాయకులు, సంజీవరెడ్డిగారి విషయంలో అసంతృప్తిచెంది, దూరమైపోతున్నారు. వీరు ముందేంచేస్తారో, చేయరో అది సంజీవరెడ్డిగారి మీద ఆధారపడిలేదని గట్టిగా చెప్పవచ్చును. కనుక ఇకముందు ఆంధ్ర కాంగ్రెస్ రాజకీయాలు బ్రహ్మానందరెడ్డి, సంజీవరెడ్డి ఆధారంగా కాక కొత్త వ్యక్తులు పాత్రధారులవుతారు. వీరిలో ముఖ్యులు చెన్నారెడ్డి గారవుతారా? అనేది అసలుప్రశ్న.

పార్లమెంటరీ పార్టీ నాయకత్వం ఎన్నికకు, పి. వి. రాజు, చెన్నారెడ్డిగార్ల ఢిల్లీ ప్రయాణానికి సంబంధమేమిటో పలువురికి అర్థంకాలేదు. బ్రహ్మానందరెడ్డిగారి కంటే

—కొరవ 7 వ పేజీలో


ఒక్కసారి చుక్కలను తాకిన- కేంద్రంలో క్యాబినెట్‌హోదా మంత్రియైన—డాక్టర్ చెన్నారెడ్డి


మంత్రిత్వం పోయింది- స్పీకరుపదవి వచ్చింది- ఇక రాజకీయరంగానికి దూరమైపోయినట్లేనేమో!


అనుభవము, సమర్థతవున్నా హోదా పెరగని మరోమంత్రి డాక్టరు కె. ఎల్. రావు.


హోదాలో ఎదగకపోయినా మంత్రిత్వం నిలిచింది! శ్రీ కొత్త రఘురామయ్య.

నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్‌వారి వంటబొగ్గు
★★★★ లీకో - LECO ★★★★
అమ్మకుకు - నెల్లూరు, గుంటూరు జిల్లాలలోని అన్ని తాలూకా కేంద్రములలోను సబ్ ఏజంట్లు కావలెను.
కావలసినవారు మాతో సంప్రదించండి.
Phone : 24. Tel · CHANDRA.
చంద్రా ఏజన్సీస్,
మేనేజింగు పార్టనర్ : శీకాకొల్లు వెంకటేశ్వర్లు.
నెల్లూరు - గుంటూరు జిల్లాలకు లీకో ఏజంట్లు.
శింగరాయకొండ - (నెల్లూరుజిల్లా)

ఫోన్ : 335. స్థాపితం : 1958.
సుస్వాగతం
మీ మిగులు బడ్జట్‌ను వాపసు చేయనక్కరలేకుండా - మీకు కావలసిన సరుకులు యావత్తు టైముప్రకారము సప్లయి చేయువారు
వొమ్మెన సుబ్రహ్మణ్యం & సన్సు
సంతపేట—నెల్లూరు (ఆ. ప్ర.)
—— డీలర్సు ——
యినుము - హార్డువేరు - రంగులు - మెటిరిక్ తూకములు,
కొలతలు - శానిటరీవేర్ - పైపులు - ఫిట్టింగులు మరియు
అన్నివిధములైన పనిముట్లు దొరుకును.

